# ఆత్మసాక్షి

రాధా కొల్లూర్

"ఏమిటి, మొదటి ప్రాసిక్యూషన్ సాక్షి ఎ–1కి అన్నగారా? రెండో సాక్షి దూరపుబంధువా? ముద్దాయిలంతా దగ్గర బంధువులా? ఇదంతా చూస్తే ఈ హత్యకేసు కుటుంబ వ్యవహారంలా ఉందే! నలుగురు ముద్దాయిలకూ నలుగురు సాక్షులూ బంధువులు. వీరిదంతా అన్నగారి కూటమిలా ఉందే!" అన్నారు జడ్జిగారు నవ్వుతూ.

జడ్జిగారు నవ్వారు కదా అని డిఫెన్సు లాయరుగారు చిరునవ్వు నవ్వారు కాని, పబ్లిక్ ప్రాసిక్యూటరు మాత్రం ధుమ ధుమ లాడుతున్నారు. ప్రాసిక్యూషన్ సాక్షులొక్కరూ సరిగ్గా తమ సాక్ష్యాన్ని ఇవ్వగలుగుతారని ఆయనకు నమ్మకం లేదు. ఆయన ఉద్దేశంలో పోలీసులు ఈ కేసుని మరింత [illegible]స్తున్నారు. ప్రాసిక్యూషన్ సాక్షుల్ని జడ్జిగారు ఆటలు పట్టిస్తున్నట్లుంది.

మొదటి ప్రాసిక్యూషన్ సాక్షిని, "ముద్దాయి నీ తమ్ముడా? అతనికీ, మీకూ మాటల్లేవా? పోనీ, మీకు మీ తల్లిదండ్రులతోనైనా మాట లున్నాయా?" అని అడిగారు జడ్జిగారు.

"లేవండి" అని, కొంచెం ఠీమాగా, "నేను మొదటినుండీ చాలా స్వేచ్ఛగ బ్రతికాను. ఒకరి అదుపాజ్ఞలు నాకు గిట్టవు" అన్నాడాయన.

"ఓహో! అయితే, మీకు ఇరుగు పొరుగు వారితోనూ, ఇంట్లో వారితోనూ కూడా మాటల్లేవా?" అని సామాన్య విషయంలా అడిగారు జడ్జిగారు.

"ఊహూఁ" అని ముందర అని, తరవాత నాలిక కరుచుకుని, "అబ్బే, వాళ్ళతో లేకేమండి? ఉన్నాయి" అని నవ్వుకున్నాడు, తత్తరపాటుతో.

అందరూ నవ్వారు, ఆయన కంగారు చూసి.

రెండో ప్రాసిక్యూషన్ సాక్షినికూడ జడ్జిగారు ఇరుకున పెట్టారు. ఆయన సుబ్బరామయ్యగారనే వ్యాపారస్థుడు. ముందర ఆయన్ని—"మొదటి ముద్దాయి మీకు తెలుసా?" అని జడ్జిగారడిగి, ఆయన తెలుసునని చెప్పగానే— "కుడి వైపునుంచి ఎన్నోవాడు?" అని అడిగారు.

సుబ్బరామయ్యగారు సందిగ్ధావస్థలో పడ్డారు. అసలే ఆయనకు కోర్టంటే భయం. బోనెక్కగానే దడ వణుకూ పట్టుకున్నాయి. దానితోబాటు, కుడి వైపు అంటే జడ్జిగారి కుడి వైపా, ముద్దాయి కుడివైపా? అన్న సందేహంతో ఒక నిర్ణయానికి చాలా సేపు రాలేక చివరకు, "నాలుగో వాడు" అన్నాడు.

"నాలుగో వాడా?" అని జడ్జిగారు రెట్టించారు.

తన తప్పు బోధపడి, "అబ్బే, కాదండి. మొదటివాడు" అని సర్దుకోబోయాడు.

అతని తత్తరపాటుకి అందరూ నవ్వారు.

జడ్జిగారు— "మీరు వ్యాపారమ్ములు కాబోలు, వ్యాపారంకూడా ఇలాగే చేస్తారా?" అని అడిగారు.

సుబ్బరామయ్యగారికి ఏం చెప్పాలో తోచలేదు.

సాక్షులెవరూ బలంగా ముద్దాయి నేరం చేసి ఉంటాడని చెప్పలేకపోతున్నారు. ముద్దాయి రంగనాథంగారికీ, హత్య చేయబడ్డ స్వామి అనే వ్యక్తికీ తీవ్రమైన కక్షలున్నాయని నిరూపించగలుగుతున్నారు గాని, అసలు హత్యని నిరూపించడం జరగటం లేదు.

స్వామి రంగనాథంగారి ఇంటికి ఒక రోజు రాత్రి ఎనిమిది గంటలకు వెళ్ళడం జరిగిందనీ, తరవాత అతను ప్రాణాలతో తిరిగి రాలేదని పోలీసువారి కథనం. అసలు హత్యకు సంబంధించిన సాక్ష్యాలు చాలా తక్కువగా ఉన్నాయి.

వాటిలో ముఖ్యమైనది, ఆరవ ప్రాసిక్యూషన్ సాక్షి ఉప్పలయ్య సాక్ష్యం. రిక్షా లాగే ఉప్పలయ్య ఆ రోజు రాత్రి స్వామిని రంగనాథంగారి ఇంటికి తీసుకు వెళ్ళడమే కాకుండా, ఆ ప్రాంతాలలోనే తిరుగుతూ, ఒక గంట తరవాత స్పృహలేని స్వామిని రంగనాథంగారి ఇంట్లోంచి నలుగురు మోసుకువచ్చి కారులో ఎక్కడికో తీసుకువెళ్ళడంకూడా చూశానని స్టేటుమెంటు ఇచ్చాడు.

డ్రైవర్ తరవాత బలమైన సాక్షి ఈ రిక్షావాలాయే. అతని సాక్ష్యం తరవాతి వాయిదాలో వస్తుంది. 'అంతవరకూ ప్రాసిక్యూషన్ కేసు బలం పుంజుకోదు' అనుకొంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణ సాయంకాలం అయిదు గంటలకు ఇంటిముఖం పట్టాడు.

• • •

దైవసహాయంగారు కోర్టు సమాచారం కోసం ఎదురు చూస్తూ రంగనాథంగారి ఆఫీసులో ఇటూ అటూ పచార్లు చేస్తున్నారు. ఆయన ఏభై ఏళ్ళ వయసుకల నల్లని, పొడుగాటి వ్యక్తి. ఇన్కమ్టాక్సు ఆఫీసరుగా పనిచేస్తున్నారు. ఆయనకూ, రంగనాథంగారికీ ప్రాణస్నేహం. ఈ హత్యానేరం రంగనాథంగారి మీద ఆరోపింపబడినప్పటినుంచీ రంగనాథంగారితో బాటు ఆయనకూడా తీవ్రమైన మనో




వ్యథ ననుభవించడమే కాకుండా, ఈ కేసు తప్పిపోయే మార్గం కోసం అన్వేషి స్తున్నారు.

విచారణ జరుగుతున్న ప్రతి రోజూ సాయంకాలం అయిదింటికల్లా రంగనాథం గారి ఇంటిదగ్గరకు వాలి, ఆ రోజు కోర్టు సమాచారమంతా తెలుసుకుని, డిఫెన్సు ప్లీడర్లతో చర్చించి, రాత్రి పన్నెండు గంటల దాకా తాము తీసుకో వలసిన చర్యల గురించి ఆలోచించి మరీ తన ఇంటికి వెళ్ళేవారు, ఆయన దృష్టిలో రంగనాథంగారు ఒక విశిష్టమైన వ్యక్తి. వయసులో చిన్నవాడైనా — బుద్ధికి బృహస్పతి; దయామయుడు; పరోపకారి. ఆయన ఎన్ని కుటుంబాలను ఆపదల్లో ఆదుకున్నాడో లెక్క లేదు.

ఆయన ఉదారబుద్ధికి తగినట్టుగా భగవంతుడు ఆయనకు చాలా ఐశ్వర్యాన్ని కూడా ఇచ్చాడు. అంతేకాక, సుమారు పదేళ్ళ నుండి ఆయన పట్టిందల్లా బంగారం అవుతూంది. ప్రస్తుతం ఆయన అధీనంలో నాలుగు వ్యాపారసంస్థలూ, ఒక రైసు మిల్లూ ఉన్నాయి.

కాని, ఆయనంటే ఓర్వలేనివాళ్ళు కొందరున్నారు. వారెవరో పైవాళ్ళు కారు. ఆయనకు దగ్గర వాళ్ళే. ముఖ్యంగా



ఆయన సోదరుడు వీరేశలింగం, మేనమామ సోమసుందరంగార్లకి ఆయనంటే గిట్టదు. ఆయన సోదరుడికి ఆయనతో పాటు పంచుకున్న ఆస్తి ఉన్నా, ఔదార్యం లేదు. పైగా తమ్ముడికి వ్యాపారం బాగా కలిసి వచ్చినందుకు మనసులో భరించలేని బాధగా ఉంది. ఆ అసూయతో రంగనాథంగారిని ఎలా నాశనం చెయ్యాలా అని ఆలోచిస్తూ, అందుకు మార్గం వస్తే చూస్తూ కాలం గడుపుతూంటారు.

అటువంటి బంధువులందరికీ శుభవార్తలా రంగనాథంగారి మీద హత్యానేరం మోపబడిందని తెలిసింది. అది ఒక విధంగా వీరేశలింగంగారి కృషిఫలితమే. సుమారు ఏడాది కిందటే స్వామి కనిపించటం లేదని, అది రంగనాథంగారి పనేనని, అతను అకస్మాత్తుగా మాయమవటం గురించి పోలీసులు దర్యాప్తు చెయ్యించాలని ఎస్. పి. గారికి మహజర్లు పంపి, తమ పార్టీ ఎమ్. ఎల్. ఎ. గారి ద్వారా పెద్ద పెద్ద వాళ్ళకి చెప్పించారు. వాళ్ళ ఒత్తిడి భరించలేక పోలీసు ఇన్‌స్పెక్టరు వేలాయుధంగారు దర్యాప్తు చేశారు. కాని, వీరేశలింగంగారి గోల తప్ప ఏ సాక్ష్యాలూ, ఆచూకీలూ దొరకలేదు.

రంగనాథంగారి ఆఫీసుకి వచ్చిన వేలాయుధంగారు తమ రంగనాథంగారిని గురించి విన్న దానికంటే ఎక్కువ మంచి అభిప్రాయం ఏర్పరుచుకున్నారు. ఆయన వలన ఉపకారం పొందని వ్యక్తి ఆ ప్రాంతాలలోనే లేడేమోననిపించింది. ఆయన వయస్సు నలభై లోపు. మనిషి పచ్చగా, దొరలాగా ఉంటారు. ఎప్పుడయినా అంటుకుంటుంది. ఎంత కొత్తవారినైనా ఆత్మీయంగా, పలకరిస్తూ, ఎంత చిన్నవారినైనా గౌరవించి మాట్లాడ్డం ఆయన ప్రత్యేకత. ఆయనముఖంలో, నుదురూ, కళ్ళూ చిన్నవైనా—ముక్కు పొడవుగా ఉండి, సుబరైన క్రాపూ, కళ్ళజోడుతో, గంభీరంతో కూడిన నమ్రత ఉట్టిపడుతూంటుంది. ఆయన మనసు చాలా లోతైనదని అనిపించినా, ఆయన స్వామి మాయమవటానికి కారణభూతుడవుతాడని వేలాయుధంగారి కింత మాత్రం అనుమానం కలగలేదు.

చాలాసేపు ఆయనతో మాట్లాడి శలవు పుచ్చుకుంటే వేలాయుధంగారితో కరచాలనం చెయ్యడానికి రంగనాథంగారు తన కుడి చెయ్యిని చాచినప్పుడు, ఆయన చేతికి ఆరు వేళ్ళు ఉండడం వేలాయుధంగారి పోలీసు దృష్టి గమనించింది. అందుకు ఆయన చిరునవ్వు నవ్వుకున్నారు.

తరవాత తమ రిపోర్టులో, స్వామి అనే వ్యక్తి ఎక్కడికో పరారై కనిపించటం లేదని కాని, బ్రతికే ఉన్నట్టు తమ అనుమానంగా ఉందని, రంగనాథంగారి కందులో ఏమీ సంబంధం లేదని పోలీసు ఇన్‌స్పెక్టరు వేలాయుధంగారు వ్రాశారు.

ఏడాది తరవాత వేలాయుధంగారికి సాంబిరెడ్డి వాఙ్మూలం ఏదుగు తద్దంత చిక్కులు కల్పించింది.

సాంబిరెడ్డి అంతట తనుగా పోలీసు స్టేషనుకి వచ్చి వాఙ్మూలం ఇవ్వలేదు.


# బేబీ ఫుడ్ సరఫరా తక్కువగా ఉన్నప్పుడు బాలఅమూల్ మీకు సహాయము చేస్తుంది.





**సీసాతో పట్టడం**

మూడవ నెలలో, ఆహారము తయారు చేయునపుడు, ఒక చెంచా బేబీ ఫుడ్‌కు బదులు, ఒక చెంచా త్వరగా జీర్ణమయే బాలఅమూల్‌ను కలపటం ప్రారంభించండి. సీసాతో ఇవ్వండి. నెమ్మదిగా పావు ¼ బేబీ ఫుడ్ ¾ బాలఅమూల్ ఉండేటట్లు చేయండి.



**చెంచాతో పట్టడం**

బాలఅమూల్‌ను, కొంచెము పాలతోగాని లేదా నీళ్ళతోగాని కలిపి పేస్టులాగ చేయండి. ఉదయము సీసాతో పాలు పట్టే ముందర చెంచాతో తినిపించండి. అనేక రుచికరమైన రకాల కోసం, పండ్ల రసం, పప్పు, గుడ్డు మొదలగు వాటితో రోజుకు 2 లేదా 3 సార్లు ఆహారాలు ఇవ్వటం నెమ్మదిగా ప్రారంభించండి.

100 గ్రాముల అమూల్ స్ప్రే, బాలఅమూల్ యొక్క ఆహార విలువల పోలిక.

| | అమూల్ స్ప్రే | బాలఅమూల్ |
|---|---|---|
| ప్రొటీన్ | 22.0 గ్రా | 22.0 గ్రా |
| కార్బోహైడ్రేట్లు | 50.0 గ్రా | 60.0 గ్రా |
| క్రొవ్వు | 18.0 గ్రా | 7.0 గ్రా |
| కేల్షియమ్ | 1.0 గ్రా | 1.0 గ్రా |
| ఫాస్ఫరస్ | 0.8 గ్రా | 0.8 గ్రా |
| ఐరన్ | 4.0 మి.గ్రా | 6.0 మి.గ్రా |
| విటమిన్ ఎ | 1500 ఐయు | 1500 ఐయు |
| విటమిన్ డి | 400 ఐయు | 300 ఐయు |
| విటమిన్ బి$_1$ | 0.5 మి.గ్రా | 0.5 మి.గ్రా |
| విటమిన్ బి$_2$ | 1.0 మి.గ్రా | 0.6 మి.గ్రా |
| విటమిన్ బి$_6$ | 0.3 మి.గ్రా | — |
| నియాసినమైడ్ | 5.0 మి.గ్రా | 5.0 మి.గ్రా |
| విటమిన్ సి | 30.0 మి.గ్రా | 50.0 మి.గ్రా |

# బాలఅమూల్

## పాలతో కూడిన ధాన్య ఆహారము దాదాపు అమూల్ స్ప్రేతో సమానము

ఖెయిరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.

పరిస్థితుల ప్రాబల్యం వలన ఇచ్చాడు. వాడు రంగనాథంగారి మిల్లులో పనిచేసే కూలీలలో ఒకడు. ఒక రోజున తప్పతాగి సాయంకాలం రంగనాథంగారి ఆఫీసులోకి ప్రవేశించాడు.

అప్పుడు ఆ ఆఫీసులో చాలామంది పెద్దమనుష్యు లున్నారు. వాళ్ళందరి ముందరా తనకు డబ్బు కావాలని రంగనాథంగారిని పొగరుగా అడిగాడు. వా డడిగిన తీరే ఆయనను రెచ్చగొట్టింది. ఎర్రగా, లావుగా ఉన్న ముప్పై ఏళ్ళ సాంబిరెడ్డి మదించిన ఆంబోతులా నిలుచోవడమే కాకుండా, వాడి ఎర్ర జీరల కళ్ళలోంచి తొంగి చూస్తున్న తృణీకార భావంతో కూడిన వెటకారం ఆయనను పళ్ళు పటపట కొరికేటట్లు చేసింది.

ద్రౌపదీ మానభంగం కోసం చీరలు వలుస్తున్న దుశ్శాసనుడిలా సాంబిరెడ్డి నిలుచుంటే, ధర్మరాజు లాంటి రంగనాథంగారు పగ తీర్చుకోవడానికి పైకి ఉరికే భీముడి అవతారం దాల్చారు. ఆయన వాడిని బయటకు పొమ్మన్నారు. వాడు పోనన్నాడు. తనకి డబ్బివ్వకపోతే గోల చేసి ఆయన గుట్టు బయట పెడతానని బెదిరించాడు.

వెంటనే ఫోనెత్తి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుతో మాట్లాడి పోలీసుల్ని పిలిపించి, సాంబిరెడ్డి తాగి వచ్చి తన ఆఫీసులో అల్లరి చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి వాణ్ణి లాక్కుపోయి కొట్లో వేశారు.

ఆ రోజు రాత్రి పోలీసువాళ్ళ దెబ్బలకు తట్టుకోలేక తన మనసులో ఉన్నదంతా కక్కేశాడు సాంబిరెడ్డి. తాగిన మైకంలో మాట్లాడుతున్నాడని ముందర అంతగా పట్టించుకోకపోయినా, తరవాత వాడి మాటలలోని విషయాలన్నీ ఒక కుట్రకు రూపం కల్పించడం వాళ్ళు గ్రహించారు. తను రంగనాథంగారి వద్ద తగినంత డబ్బు గుంజలేకపోయినా, తరవాత తన గతి ఏమైనా, రంగనాథంగారిని కోర్టు కెక్కించి కక్ష తీర్చుకుంటానని సాంబిరెడ్డి పంతం పట్టాడు.

వాడు చెప్పినదంతా ఒక జరిగిన కథలా అతికింది. ఇక దాన్ని కట్టుదిట్టమైన సాక్ష్యాల ద్వారా ఋజువు చేస్తే, ఇక తిరుగులేని కేసు అవుతుందని పోలీసులు అనుకున్నారు.

వెంటనే వాడిని అప్రూవరుగా తీసుకుని వాడి వాఙ్మూలం మాజిస్ట్రేటు ఎదుట రికార్డు చేశారు. తరవాత ముద్దాయిలను అరెస్టు చేసే ప్రయత్నానికి దిగారు పోలీసు ఇన్స్పెక్టరు వేలాయుధంగారు. ఈ కేసు దర్యాప్తు చెయ్యటం చాలా కష్టమని ఆయనకు తెలుసు.



ఇంటి పని  చిత్రం—ఎస్. జి. నరసింహారెడ్డి (సికింద్రాబాదు)

ఎనిమిది నెలల క్రిందట జరిగిన నేరం అది. హత్య జరిగినట్లు ఋజువు చెయ్యటానికి శవం లేదు కదా, దహనం చేయబడిన చోట ఏ ఆనవాళ్ళూ కనిపించే ఆస్కారం లేదు.

సాంబిరెడ్డి కథనం ప్రకారం ఎనిమిది నెలల క్రిందట ఒక రోజు రాత్రి స్వామి రంగనాథంగారింటికి వచ్చాడనీ, అతను లోపలికి వచ్చిన వెంటనే సాంబిరెడ్డి, అతని తమ్ముడు రామిరెడ్డి స్వామి నెత్తిమీద ముసుగు వేసి, నోట మాట రాకుండా గుడ్డలు కుక్కి, ఊపిరాడకుండా కాళ్ళూ చేతులూ కట్టేశారనీ, ఆ సమయంలో రంగనాథంగారి మేనల్లుళ్ళు ఇద్దరు తోడ్డై అతని పీక నొక్కి చంపేశారనీ, తరవాత ఆ శవాన్ని బయట కారులో వేసి తీసుకువెళ్ళి దహనం చేశారని తెలుస్తూంది.

ఈ హత్యాకాండంతా రంగనాథంగారి ఆజ్ఞానుసారం జరిగిందని, అందువలన ఆయనను మొదటి ముద్దాయిగానూ, అతని మేనల్లుళ్ళిద్దరూ రెండవ, మూడవ ముద్దాయిలుగానూ, కారు డ్రైవరు నాలుగవ ముద్దాయిగానూ పోలీసువారు కేసు పెట్టారు.

ఒక్క సాంబిరెడ్డి తప్ప కేవలం హత్య జరుగుతూండగా చూసిన వాళ్ళు సైవా క్కెవరూ లేరు. ఆ సమయంలో సాయపడ్డ సాంబిరెడ్డి తమ్ముడు రామిరెడ్డి ఈ సంఘటన జరిగిన రెండు నెలలకే చనిపోయాడు. అందువలన హత్యను ఋజువు చేయగలిగే ఆధారాలు కరువయ్యాయి.

కాని, రంగనాథంగారికీ, స్వామికీ మధ్య స్పర్థలు తీవ్రంగా ఉండేవనీ, అందువలన స్వామిని చంపించడానికి రంగనాథంగారికే బలమైన ఉద్దేశ్యం ఉందనీ సోమసుందరం, వీరేశలింగంగారి సాక్ష్యాల ద్వారా ఋజువు చెయ్యగలుగుతున్నారు పోలీసువారు.

హత్య జరిగిన నాటి రాత్రి స్వామి రంగనాథంగారి ఇంటికి రిక్షా మీద వచ్చాడని సాంబిరెడ్డి పోలీసులతో చెప్పాడు. ఆ రిక్షా వాడి కోసం పోలీసులు గాలించి గాలించి పట్టుకొన్నారు. వాడి పేరు ఉప్పలయ్య.

వీడే కాక మరి కొందరు సాక్షుల్ని పోలీసులు సిద్ధంచేశారు. రంగనాథంగారి కారులో ఆ సమయంలో ఎవర్నో, ఎక్కడికో తీసుకెళ్ళడం చూసిన బసవలింగం, సత్యరాజు, అంతేకాక కట్టెలమ్మిన సదాశివం మొదలైన సాక్షుల్ని ఏర్పరిచి పోలీసువారు కేసును వీలైనంత పకడ్బందీగా తయారు చేశారు.

జరిగిం దేదైనా ఈ హత్యానేరం రంగనాథంగారి మీద మోపబడినందుకు సంతోషించిన వాళ్ళు బహు కొద్దిమంది. విచారించిన వారే ఎక్కువ మంది. ఆయన ఔన్నత్యానికి అసూయపడ్డ వాళ్ళు—"ఎంత ఘోరం! ఎంత కష్టం ఉన్నా మనిషిని హత్య చేయిస్తాడా? తగిన శిక్ష పడాలిసిందే" అన్నారు. ఆయన మంచితనం వలన ఉపకారం పొందిన వాళ్ళు, "అయ్యో! పాపం! నిజంగా ఆయన చేశాడో లేదో, ఆయన మంచే ఆయనను కాపాడుతుంది" అన్నారు.

దైవసహాయంగారు 'కేసులో బలం లేదు, అదే పోతుందిలే' అని ఊరుకో కూడదని, చిన్న పామునైనా పెద్ద కర్రతోనే కొట్టాలని, ప్రాసిక్యూషన్ సాక్షుల సాక్ష్యాలు వీలైనంత వరకూ బలం లేనివిగా చెయ్యాలని ప్రయత్నిస్తున్నారు.

రంగనాథం గారి బంధువులైన సాక్షులందరి వద్దకూ వెళ్ళి ఎంతో కష్టం మీద వారికి బాంధవ్యం శాశ్వతమైనదనీ, కక్షలు తాత్కాలికమైనవనీ నచ్చ చెప్పి తాము చెప్పే సాక్ష్యంలో నేరం జరిగిందనే అనుమానమేగాని, తమకు స్పష్టమైన నమ్మకం లేదన్నట్లు చెప్పించారు.

ఆయనకు ముఖ్యంగా ఆందోళన కలిగించిన సాక్షి రిక్షావాలా ఉప్పలయ్య. వాడికి ఎంతో డబ్బిస్తాననీ, వాడు తన స్వంత రిక్షా కొనుక్కోవచ్చుననీ ఆశపెట్టి వాణ్ణి మళ్ళిద్దామనీ చూశారు. కాని, లాభం లేకపోయింది. వాడు తను అబద్ధమాడననీ, తనకు తెలిసింది తెలిసినట్లు చెబుతాననీ స్పష్టంగా చెప్పాడు. ఎంతో ప్రయత్నం చేసిన తరవాత ఇక వాడు డబ్బుకు లొంగడనీ, వేరే మార్గాలేమైనా ఉన్నాయేమో చూడాలనీ దైవసహాయంగారు నిశ్చయించారు.

• • •

ఉప్పలయ్యకు వయసు ఏభై ఉంటుంది. అతను సుమారు పదేళ్ళ నుండి రిక్షా లాగుతున్నాడు గాని, అంతకు ముందు చాలా రకాల జీవితాలు గడిపాడు. రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుడుగా పని చేశాడు. బర్మా వెళ్ళొచ్చాడు. యుద్ధంలో చేతి వేళ్ళు రెండు పోగొట్టుకున్నాడు. తరవాత కొన్నాళ్ళు గుంటూరులోనే ఒక నూనె మిల్లులో పనిచేశాడు. యజమానితో మాటామాటా వచ్చి పని మానేశాడు.

ఒకరి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడడం అతనికి గిట్టదు. రెండు మూడు కూలిపనులు చేసి మానేశాక రిక్షా



తాగడం మొదలెట్టాడు. అతని రంగు కారునలుపు. విశాలమైన నుదురూ, కోటేరేసినట్లున్న ముక్కూ, ఎర్ర జీర ఉన్న పెద్ద కళ్ళూ, తెల్లబడ్డ పొడవైన మీసాలూ, తెల్లని గిరజాల జుట్టూ, కండలు తిరిగిన దేహంతో ఠీవిగా ఉంటాడు. చీకట్లో అతన్ని చూస్తే పిల్లలు జడుసుకుంటా రనిపిస్తుంది.

అతని గొంతుక పెద్దదైనా మని షిలో మృదుత ఉంది. అన్యాయాన్ని సహించడు. మొదటి భార్య చనిపోతే, ఏడాది క్రితం తన కన్నా చాలా చిన్నదైన రత్తమ్మను పెళ్ళాడాడు. రత్తమ్మ భర్తకి తన సంపాదన చాలడం లేదు. రత్తమ్మకి పాతికేళ్ళుంటాయి. తనది ఈ ఊరు కాదు. ఎక్కడినుండో బ్రతికి చేసుకుందామని ఆ ఊరు వచ్చింది.. ఉప్పలయ్య ఆమెకు ఆశ్రయమిచ్చి, పెళ్ళిచేసుకున్నాడు.

ఆ పట్టణంలో రిక్షావాళ్ళ సంఘం ఒకటుంది. అది ఎర్ర జెండా పార్టీవాళ్ళు నడుపుతున్నారు. వారి సిద్ధాంతాలు అత నికి చాలా వరకూ నచ్చాయి. కాని, దేవుడు లేడంటే అతను ఒప్పుకోడు. ఆ సంఘంలో అతనూ మెంబరే. అంతేకాక, ఆ సంఘ నాయకులు చెప్పే విషయాలలో కొన్ని టినే నమ్ముతాడు. తనలాంటి పేదవాళ్ళ దుస్థితికి ధనికులూ, బూర్జువాలూ కారణమని నమ్ముతాడు గాని, తనని దోచుకుంటున్న ధనికులు మాత్రం సుఖపడుతున్నారని అతనికి నమ్మకంలేదు.

రంగనాథంగారి 'కేసు'లో ఉప్ప లయ్యకు సంబంధించినంతవరకూ అతని పాత్ర చాలా చిన్నది. కాని, అటు పోలీసు వారూ, ఇటు రిక్షావాళ్ళ సంఘం, డిఫెన్సు లాయర్లూ — అంతా కలిసి అదొక సినిమా హీరో పాత్రంత పెద్దది చేసేశారు. ముఖ్యంగా సంఘం వాళ్ళు ఇది దోపిడీదార్లకూ, శ్రామికవర్గానికీ అనాదిగా జరుగుతున్న యుద్ధంలో ఒక భాగం అన్నారు. శ్రామిక వర్గాలు బూర్జు వాలకు బుద్ధి చెప్పవలసిన సమయం ఇదే నన్నారు.

'రంగనాథమంటే ఎవరు? కార్మిక వర్గం రక్తం తాగి బతికే దోపిడీ దారు; బూర్జువా. అటువంటి వాళ్ళు ఉండబట్టే ఈనాడు సంఘం రథ చక్రాల క్రింద పడి ఉప్పలయ్యలాంటి శ్రామికులు నలుగుతున్నారు. అందు కని ఉప్పలయ్య తప్పక రంగనాథం గారికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వా లి' అని సంఘ నాయకులు అతనికి ఉద్బోధించారు.

---

మందహాసం

ఫొటో—ఆర్. ఉదయభాస్కర్ (ఏలూరు)

# సంఘం చెక్కిన శిల్పం

మానవజీవితం చీకటి వెలుగుల సమ్మేళనం. ఈ నిజాన్ని తెలుసు కొని తమ జీవితాన్ని అందంగా మలుచుకునే వారు కొందరు; వికారంగా దిద్దుకునే వారు కొందరు. చీకటిలో నిజాయితీకి పట్టం కట్టిన మానవుడే, కలిమిలో నిజాయితీకి సమాధి కట్టడం, డబ్బు మనిషిని పిచ్చివాడిని చేసే అతిశయం, ఆశయాలు దురాశల ముసుగుకింద చిక్కుకొన్న సమయంలో మానవత చెక్కు చెదరని గాథే 'సంఘం చెక్కిన శిల్పం'.

ఇందులోని పాత్రలు మన జీవితానికి దగ్గరగా కనిపిస్తాయి. కథలో కొత్తదనం లేకపోయినా కథనంలోను, దర్శకత్వంలోను మెరుపులు కలవేమో అనిపిస్తుంది. ఈ నాటకాన్ని ఎవరితో, ఎవరు పోటీ పడి రక్తి కట్టించారు. ఒక్క అల్లుడు పాత్ర మినహాగా ఉంది కాని, మిగిలిన పాత్రలు రాణించాయి. ఇందులో దర్శకుడుగా కె. ఎస్. టి. శాయి వారి పాందగా నటించి మన్ననలు అందుకొన్నారు. పాత్రోచితంగా నటించిన శ్రీమతి సీతాలక్ష్మి ఉన్నా తన అనుభవ పూర్వకమైన నటనతో చక్కగా నటించి అభినందనలు అందుకుంది. రాముడుగా నటించిన టి. నాగేశ్వరరావు బాగా నటించారు. ఈ ముగ్గురూ కథను నడిపించుకు పోయారు.

'కళాసాగర్' సంస్కృతిక సంస్థ వారు ఈ కార్యక్రమాన్ని ఇటీవల రాజ అన్నామలై హాలులో నిర్వహించారు. నాటకం మొదటినుంచి ఆఖరు వరకూ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

కాని, కర్టెన్‌కు ఒక పక్క మాత్రుల సువ్వడం ఎందుకో? ఆ సంగతి మరిచి లోపలికి వెళ్ళడానికి కర్టెన్‌ను బలవంతంగా లాగడం, దీనితో కుస్తీ పట్టడం ఎందుకో అర్థం కాదు. ఇందుకోసమే స్టేజి రిహార్సల్ అవసరం అనుకుంటాము.

సంగీతం, మేకప్ బాగానే ఉన్నాయి.


ప్రథమంలో ప్రపంచ తెలుగు మహా సభల కన్వీనర్ శ్రీ టి. వి. కె. శాస్త్రి, జాయింట్ కన్వీనర్ ఎల్. రాజు వేదిక మీదకు 'కళాసాగర్' కార్యదర్శి ఆహ్వా నించగా, సంఘాధ్యక్షులు డాక్టర్ సుబ్బ కృష్ణారెడ్డి పుష్పమాలలతో వారిని సన్మానించారు. ప్రపంచ తెలుగు మహా సభల విజయానికి మద్రాసులోని తెలుగు వారందరూ అన్ని విధాలా సహకరించా లని ఎల్. రాజు విజ్ఞప్తి చేశారు.

అనంతరం ప్రధాన అతిథిగా వచ్చిన దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్ 'సంఘం చెక్కిన శిల్పం' నాటకంలోని గొప్పతనాన్ని, నటీనటుల కృషిని అభినందించారు.

ఇదే వేదికమీద 'కళాసాగర్' అనుబంధ సంస్థ విశ్వనాథం గ్రంథాలయానికి ప్రసిద్ధ నటుడు శ్రీ జగ్గయ్య రామారావు రు. 116 విలువగల గ్రంథాలను శ్రీ ఉమామహేశ్వరరావుకు అందించారు.

'సంఘం చెక్కిన శిల్పం' — రచన శ్రీ కె. ఎస్. టి. శాయి. దర్శకత్వం శ్రీ పి. ఎల్. నారాయణ. నిర్వహణ పైన్ ఆర్ట్స్ థియేటర్, రాజప్ప.

ఇందులో జి. ఎల్. రాజు, ఎస్. వాసుదేవమూర్తి, పి. ఎస్. దేవ, పి. రామకోటేశ్వరరావులు నటించారు.



---

'రంగనాథం హంతకుడు!' అని అతని పూర్తిగా నిర్ధారణ చేయలేక పోయారు.

[illegible]

"మళ్ళీ ఆ రాత్రి ఒక వ్యక్తిని రంగనాథం గారి ఇంటికి తీసుకెళ్ళినట్టు బాగా జ్ఞాపకముందా?" అని లాయరు గారు ప్రశ్నించారు.

"ఉందండి."

"అతని మొహం చూశావా?"

"లేదండి."

"ఎందుకని?"

"తలకి మఫ్లరు చుట్టుకున్నారండి."

"మనిషి ఆకారం జ్ఞాపక ముందా?"

"ఉందండి. సన్నగా ఉంటారండి. అంత పొడుగూ కాదు, పొట్టి కాదండి. [illegible] ఉంటారండి."

"ఇంకెప్పుడైనా ఆ మనిషిని చూశారా!?"

"లేదండి."

"బాగా ఆలోచించు. ఆ వ్యక్తి చనిపోయిన స్వామే ఎందుకు కావాలి? ఇంకెవరైనా ఎందుకు కాకూడదు? మన్నా స్వామిని ఎరుగుదువా?"

"అంత బాగా తెల్దండి."

"పోనీ, ఆ రిక్షాలో ఎక్కిన వ్యక్తిని తరవాత ఎప్పుడైనా చూశావా?"

సాక్షి కొంచెం ఆలోచించి, "లేదండి" అన్నాడు.

పోలీసులు డిఫెన్సు వకీలు ఉద్దేశం గ్రహించారు. కాని, అది నీ వల్ల ఏమవు తుందిలే అన్నట్లు చూశారు.

"అతను నీ కెంత ఇచ్చాడు?"

"అర్ధ రూపాయి."

"అతను ఇచ్చినప్పుడు అతని చేతి వైపు చూశావా?"

"చూశానండి."

"మరి ఏమైనా నీకు తేడా కనిపించిందా?"

పబ్లిక్ ప్రాసిక్యూటరు ఆ ప్రశ్నకు తన ఆక్షేపణ తెల్పుదామని లేచేసరికి, సాక్షి—"కనిపించింది" అని చెప్పెయ్యడం జరిగింది. అందువలన ఆయన తన ఆక్షేపణ తెలియపరచినా, జడ్జిగారు దానిని నిరాకరిస్తూ, "ఏమి టా తేడా?" అని అడిగారు.

"ఆయన చేతికి ఆరువే ళ్ళున్నా యండి."

పోలీసులు ఆ మాట విని చిత్తర పోయారు. డిఫెన్సు లాయరుగారు సాక్షి చేత మరోసారి అదే విషయం చెప్పిం చారు. అంతేకాక, ముద్దాయి రంగనాథం కుడిచేతిని సాక్షికి చూపించి, ఆ చేతికి ఐదువేళ్ళుండడం వలన అదే చెయ్యిగల వ్యక్తిని తను ఆ రోజు రాత్రి రంగనాథం గారింటికి తీసుకువెళ్ళాడని ధ్రువ పరిచారు.

తరవాత తమ వాదనలో డిఫెన్సు లాయరుగారు ఉప్పలయ్య సాక్ష్యంతో నిర్ధారించబడినట్లు, ఆ రోజు రాత్రి రిక్షాలో వెళ్ళింది రంగనాథంగారు కాదని, వేరెవరూ కారని, అయినా, స్వామి ఇంచుమించు రూపురేఖలో ఒకలాగే ఉండడం వలన మొదట పొరబడినా, తరవాత తనకి డబ్బిచ్చిన చేతికి ఆరు వేళ్ళుండడం ఉప్పలయ్య గుర్తుతెచ్చు కున్నందువలన ఆ విషయం నిర్ధారణ చెయ్యగలిగామని వాదించారు.

తీర్పు రోజున కోర్టు హాలంతా జనంతో కిటకిటలాడిపోయింది. మధ్యాహ్నం లంచ్ బ్రేకయ్యాక జడ్జి గారు తమ అభిప్రాయం తెలియచేసేముందుగా ఒకే ఒక వాక్యంలో తమ తీర్పు వెలియ పరిచారు.

రంగనాథంగారి మీద కేసు కొట్టేశారు.

వెంటనే ఆ రాత్రి రంగనాథంగారు డైవర్ రాం గారితో సహా వెంకటేశ్వ రుని సన్నిధికి తన తలనీలా లర్పించడానికి కారుమీద వెళ్ళిపోయారు.